
2 లో..

## ప్రొటెస్టాండ్ క్రిస్టియన్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి





జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు : 14




## రమ్య సైక్లింగ్‌లో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం

జాతీయ స్థాయిలో సైతం మెడల్ సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలి
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వార్త 2లో

## జిల్లాలో యూరియాకు ఎలాంటి
# కొరత లేదు

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో రబి సీజన్లో యూరియా పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్




**నల్గొండ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, అందువల్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో రబీ సీజన్లో యూరియా పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ...మిగతా 2లో

## ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందడంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి 2



## పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

8 లో..



## ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం



చిట్యాల డిసెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాటి దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో లారీల ఓనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యలను పరిష్కరించాలని కోరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని గతంలో ఆరు సంవత్సరాలు దాటిన లారీల రెన్యువల్ 1000 ఉండేదని దాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం పెంచుకుంటూ నేడు లారీల ఫిట్ నెస్ ల ఛార్జీ 30వేలు చేసిందని ఇది సామాన్య లారీ ఓనర్ లకు భారంగా మారుతుందని అన్నారు.

# జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు

### రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో రబీ సీజన్లో యూరియా పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్

(మొదటి పేజీ తరువాయి)



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలో యూరియా పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. ఈ రబీ సీజన్లో నల్గొండ జిల్లాకు 74, 955 మెట్రిక్ టన్నుల యూరియా అవసరాం కాగా, ఇప్పటివరకు రైతులు 35378 మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేశారని తెలిపారు. మండలాలలో ప్రస్తుతం 2730.9 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, అంతేకాక 10, 527 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాకు కూడా అందుబాటులో ఉందని, మొత్తం 13936 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఇంకా అవసరమైన యూరియా ను ఇండెంట్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జిల్లాకు పంపిస్తున్నదని కలెక్టర్ వెల్లడించారు. యూరియా సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నదని, ఎవరైనా ప్రైవేటు డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, నిర్దేశించిన పరిమాణం కన్నా ఎక్కువ యూరియాను అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా5 సంవత్సరాల పాటు వారి లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో అవసరమైనంత యూరియా అందుబాటులో ఉన్నందున రైతులు యూరియా కై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఆన్లైన్లో యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునేందుకు ఎలాంటి సమస్యలు లేవని, ఒకవేళ ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు రైతులకు సహకరిస్తారని తెలిపారు. కౌలు రైతులు సైతం ఈ యాప్ ను వినియోగించుకోవచ్చని తెలిపారు. యూరియాకు సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800425142 కు లేదా రాష్ట్రస్థాయిలోని హెల్ప్ లైన్ నెంబర్ 1800 5995779 ను సంప్రదించవచ్చని చెప్పారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద షామియానా తో పాటు, తాగునీటిని ఏర్పాటు చేయాలని,ప్రతి అమ్మకం కేంద్రంలో కనీసం 3 కు తక్కువ కాకుండా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా అమ్మకాలను ఉదయం 6 గంటల నుండి ప్రారంభించాలని ఆమె ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయా దేవి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా ఉద్యాన శాఖ డిడి కే. సుభాషిని తదితరులు హాజరయ్యారు.

# రమ్య సైక్లింగ్ లో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం

### జాతీయ స్థాయిలో సైతం మెడల్ సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా కేంద్రంలోని కంచనపల్లికి చెందిన రమ్య సైక్లింగ్ లో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రమ్యను అభినందిస్తూ సైక్లింగ్ లో జాతీయ స్థాయిలో సైతం రాణించాలని, రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయిలో ఆడేందుకు అర్హత సాధించిన రమ్యకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరఫున 10000 రూపాయలు, జిల్లా యంత్రాంగం తరుపున 12,500/- రూపాయలు మంజూరు చేశారు. జాతీయ స్థాయిలో సైతం మెడల్ సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన ఎన్. రమ్య చిన్నప్పుడే తండ్రిని కోల్పోగా తల్లి కూలీ పనులు చేస్తూ డిగ్రీ చదివిస్తున్నది. హైదరాబాదులోని సరోజినీ నాయుడు వనిత కాలేజీలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న రమ్య సైక్లింగ్ పై ఆసక్తితో ప్రైవేట్ లో సైక్లింగ్ నేర్చుకొని హైదరాబాదులో నిర్వహించిన ఖేలో ఇండియా సైక్లింగ్ లో పాల్గొనడం జరిగింది. అంతేకాక తెలంగాణ రాష్ట్ర స్థాయిలో సైక్లింగ్ లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయికి అర్హత పొందింది. ఉత్తరాఖండ్లో నిర్వహించిన ట్రాక్ నేషనల్, ఒడిస్సా రోడ్ నేషనల్ ట్రాక్ లో పాల్గొనడం జరిగింది. సైక్లింగ్ లో రమ్య ప్రతిభను గుర్తించిన జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సోమవారం జిల్లా కలెక్టర్ తో రమ్య జాతీయ స్థాయి లో పాల్గొనే విషయం చర్చించగా, జిల్లా కలెక్టర్ రమ్య ను అభినందిస్తూ జాతీయస్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొనేందుకు గాను జిల్లా యంత్రాంగం తరఫున ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడలు అభివృద్ధి అధికారి అక్బర్ అలీ ఉన్నారు.

ప్రొటెస్టాండ్ క్రిస్టియన్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

# యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ కోదాడ అధ్యక్షులు

క్యోదాడ టౌన్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ట క్రిస్టియన్లకు సంబంధించిన సమస్యలను సీఎం రేవంత్ రెడ్డితో ప్రస్తావించి వాటి పరిష్కారానికి తమవంతు కృషి చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కోదాడ నియోజకవర్గ క్రిస్టియన్ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ స్పందించి హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ప్రొటెస్టెంట్ క్రిష్టియన్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటూ వస్తున్నారని వారిని అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆమె అన్నారు. ముఖ్యంగా నామినేటర్ పదవుల కేటాయింపులో అధిక ప్రాధాన్యత ప్రతిస్టెంట్ క్రైస్తవులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా క్రిస్టియన్ ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన రాష్ట్ర తెలంగాణ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్స్ అసోసియేషన్ నాయకులు గోనే సాల్మన్ గా రాజ్ కు ప్రభుత్వ నామినేట్ చైర్మన్ పోస్ట్ అదేవిధంగా వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఇతర పదవుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గోనే సాల్మన్ రాజ్ 1983 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నేడు అనేక దాలలో పనిచేశారని అన్నారు.రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చెందిన పాస్టర్లు క్రిస్టియన్ సంస్థల నాయకులు గోనే సాల్మన్ రాజు కు నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరుతున్నాం. కోదాడ నియోజకవర్గం యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యేసయ్య మాట్లాడుతూ గోనె సాల్మన్ రాజ్ నాయకత్వాన్ని రాష్ట్ర క్రైస్తవ నాయకులు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వంటపాక జానకి- మాజీ మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు కోదాడ. నియోజకవర్గం అసోసియేషన్ కోఆర్డినేటర్ సుందర్ రావు నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ రాజేష్,కోదాడ పట్టణ అధ్యక్షులు ప్రభుదాస్ నడిగూడెం మండల అధ్యక్షులు ఏసురత్నం ఇతర అసోసియేషన్ నాయకులు పాల్గొని మాట్లాడారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందడంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందడంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా జిల్లా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ బ్యాంకులలో ప్రజలు, ప్రభుత్వ శాఖలు నిర్వహించని బ్యాంక్ అకౌంట్లలో సుమారు 66 కోట్ల రూపాయలు ఉన్నాయని, అందులో ప్రభుత్వ శాఖలకు సంబంధించి 20 కోట్ల రూపాయలు ఉండగా, తక్కినవి ప్రజలకు సంబంధించిన వినియోగించని, మరిచిపోయిన ఖాతాలు ఉన్నాయని, వాటిని సాధ్యమైనంత త్వరగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. యూరియా పంపిణీకీ సంబంధించి ఎక్కడ వివాదాలు రాకుండా మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. యూరియా విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పత్తి కొనుగోలుకై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ ద్వారా సమస్యలు రాకుండా సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని, ఎక్కడైనా సమస్య వస్తే అవసరమైన చోట రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. త్వరలోనే జిల్లాకు రవాణా కమిషనర్ రానున్నారని, ఈ సందర్భంగా జిల్లాలో చిట్యాల అండర్ పాస్, రహదారుల పై ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితరు అంశాలపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలైన దేవరకొండ, పెద్దవూర ప్రాంతాలలో అన్ని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలలో ఈసీఐఎల్ సహకారంతో ఏర్పాటు చేయనున్న అ(ల్ట్రా సౌండ్ మిషన్లు, ఇటీవల దివ్యాంగులకు పంపిణీ చేసిన ట్రై సైకిల్స్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాగా ఈ సోమవారం మొత్తం(97) ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు (46) రెవెన్యూ శాఖకు సంబంధించి (51) ఫిర్యాదులు వచ్చాయి. స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణం పీడీ రాజ్ కుమార్, డిఆర్డిఓ



శేఖర్ రెడ్డి, దేవరకొండ ఆర్ డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

మండలంలోని జూలూర్, పెద్దగూడెం, గోస్కొండ, భీమనపల్లి, వంకమామిడి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించారు. పెద్దగూడెం గ్రామ మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి ఇటీవల మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.అదేవిధంగా అలీనగర్‌కు చెందిన సీత మల్లయ్య, జూలూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి జంగయ్య, మేకల మల్లారెడ్డి, పురపాలక కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన పుణ్య బిక్షపతి, భీమనపల్లికి చెందిన నాంపల్లి నరసింహ, కలుకూరి అరుణ, వంకమామిడి గ్రామానికి చెందిన మచ్చ సురేష్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల బంధువులకు ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్,



సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి, కర్నాటి వరలక్ష్మి పాండు, మాజీ సర్పంచులు శ్రీశైలం గౌడ్, ఫకీరు సుధాకర్ రెడ్డి, యాకరి నరసింహ, గుర్రం విట్టల్, ఉపసర్పంచ్ అవనిగంటి బాలరాజు, కొమురి విజయ్, ఐతరాజు బిక్షపతి, మక్బుల్, సురివి కాటంరాజు, సిద్ధగోని లింగస్వామి, వాకిటి మాధవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కలకూరి పాండు, కలుకూరు శ్రీకాంత్, నోముల ఉపేందర్ రెడ్డి, నల్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తో మోడల్ స్కూల్ కు ముప్పు- డిప్యూటీ తహసీల్దార్‌కు పివైఎల్ వినతిపత్రం



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

పట్టణంలోని నారాయణగిరి రోడ్డులో ఉన్న మోడల్ స్కూల్ పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి పగడాల శివ తెలిపారు. పివైఎల్ పోచంపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను తగలబెట్టడం వల్ల వచ్చే పొగ, దుర్వాసన కారణంగా విద్యార్థులు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని, చదువుకు అంతరాయం కలుగుతోందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్‌ను స్కూల్‌కు దూరంగా తరలించాలని, స్కూల్‌కు వెళ్లే రోడ్డును మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, యాదవ్ పాల్గొన్నారు.

# పాలనకు తోడ్పాటు.. గ్రామ పంచాయతీకి ఉచిత ఫ్రీజర్ బాక్స్ అందజేత

**మండల ప్రజలకు అందుబాటులో ఉచిత ఫ్రీజర్**

తుంగతుర్తి, డిసెంబర్ 29,(ప్రజా జ్యోతి):గ్రామపంచాయతీ పనితీరును మరింత సమర్థవంతంగా చేయాలనే ఉద్దేశంతో అక్షర ఫౌండేషన్, సూర్యాపేట ఆధ్వర్యంలో, ఎస్ కె ఆర్ కన్ స్ట్రక్షన్స్ సూర్యాపేట వారి సౌజన్యంతో ఉచిత ఫ్రీజర్ ను తుంగతుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయానికి అందజేసినట్లు బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులుసంకినేని రవీందర్ రావు అన్నారు. సోమవారం గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబాకు ఫ్రీజర్ బాక్స్ ను అందజేసిన అనంతరం రవీందర్ రావు మాట్లాడుతూ.... గ్రామ పాలనలో సాంకేతిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వాటి ద్వారా ప్రజలకు వేగవంతమైన సేవలు అందించవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సామాజిక స్పృహ కలిగి ఉండాలని, పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం పడకూడదని అనే ఉద్దేశం తో ఫ్రీజర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైకుంఠదామ యాత్ర వాహనం త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న అక్షర ఫౌండేషన్ ను అభినందించారు. అక్షర ఫౌండేషన్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫ్రీజర్ కావలసిన వారు 95159 38163 మరియు 7036259922 నెంబర్లను సంప్రదించి తీసుకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ ఉప సర్పంచ్ యనగందుల శ్రీను, పంచాయతీ కార్యదర్శి మడిపెద్ది శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దామరచర్ల ఎంఈఓ కి ఘన సన్మానం

**మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండల విద్యాధికారి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కేతావత్ సైదానాయక్ ను సోమవారం దిలావర్ పూర్ పాఠశాల లో తెలుగు పాఠశాల సముదాయ భాషోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీనియర్ భాషోపాధ్యాయులు రామావత్ లాలు గుడిపాటి కోటయ్య ధనావత్ సీతారాములు మాట్లాడుతూ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా ఉన్న సైదా నాయక్ మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించడం తెలుగు కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు సంతోషకరమన్నారు.ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ తెలుగు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు భాషా బోధనలో మెలకువ లను విద్యార్థులకు నేర్పించి వారిని ఉన్నత




పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈకార్యక్రమంలో భాషోపాధ్యాయులు జయరాజు, జానయ్య, భగవాన్, శ్రీనివాస్, కోట నాయక్, మక్లా, రాజశేఖర్ రాము, మంగమ్మ నాగమణి, జ్యోతి, జయమ్మ, రాధ, విజయ,పద్మ, లక్ష్మీబాయి రత్నప్రభ, నరసింహ, నీల్యా తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**విద్యార్థులకు విద్యతోనే భవిష్యత్తుశ్రీ చైతన్య ఈజీఎం మురళీకృ**

క్ణోదాడ టౌన్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):కోదాడ విద్యార్థులకు విద్యతోనే మంచి భవిష్యత్తు ఉందని విద్యను ఎవరు దొంగలించలేరని గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీ చైతన్య ఈజిఎం మురళీకృష్ణ అన్నారు. 2022- 23 విద్యా సంవత్సరంలో శ్రీ చైతన్య రెసిడెన్షియల్ క్యాంపస్ లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఐఐటీలో 22 మంది, ఎన్ఐటీలో 29 మంది, ఎయిమ్స్ ఢిల్లీలో ఒకరు సీట్లు సాధించారు వారిని సన్మానించే కార్యక్రమం సోమవారం శ్రీ చైతన్య రెసిడెన్షియల్ క్యాంపస్ లో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ చైతన్య ఈజీఎం మురళీకృష్ణ పాల్గొని విద్యార్థులను శాలువా బొకేతో ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకుని మా కళాశాలలోనే ఇంటర్మీడియట్



పూర్తి చేసిన విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటి లో సీట్లు సాధించడం అభినందనీయమని అన్నారు. వీరిలో ఒక విద్యార్థి ఆల్ ఇండియా 8వ ర్యాంకు సాధించి ఎయిమ్స్ ఢిల్లీలో సీటు సాధించినట్లు తెలిపారు. మా పాఠశాలలో చదివిన సూపర్ సీనియర్ శృతిలయ వారణాసి ఐఐటీలో సీటు సాధించి 60 లక్షల ప్యాకేజీ సాధించినందుకు ఆమెని ఘనంగా సత్కరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటయ్య, తెలంగాణ కోఆర్డినేటర్ జయరాజు, ప్రిన్సిపల్ గోపాలస్వామి, సూర్యాపేట కోఆర్డినేటర్ వెంకట్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కథనం కదిలించింది


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
21 Dec 2025 - Page 6

## నడవలేని కాళ్లకు చక్రాలపైనే ఆశ

నన్ను నడిపించే బండి ఇప్పించండి
మూడు చక్రాల బండి కోసం వికలాంగుడి కన్నీటి విజ్ఞప్తి

తుంగతుర్తి, డిసెంబర్ 20.(ప్రజా జ్యోతి): రెండువేళ్ల కాళ్లపై నిలబడలేని శారీరక వికలాంగతతో బాధపడుతున్న ఓ నిరుపేద వ్యక్తి, మూడు చక్రాల బండి కోసం నాయకులు.. నాయకులు, అధికారుల తలుపులు తడుతూ కన్నీటితో వేడుకుంటున్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన పుల్లూరు సురేష్ అంగవైకల్యంతో జన్మించి శారీరక వైకల్యం తో జీవిస్తున్నాడు. నడవలేని స్థితిలో ఉన్న చేతులతో మూడు చక్రాల సైకిల్ ను నడిపించగల సామర్థ్యం తనకు ఉందని చెబుతూ తనకు అనువైన మూడు చక్రాల బండి ఇవ్వాలని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ను కన్నీటితో వేడుకుంటున్నాడు. ఇంటి ముంగిటకే పరిమితమైన తన ప్రపంచం బయటకు రావాలంటే ఇతరుల సహాయం తప్పనిసరిగా మారిందని, ఆ పరిస్థితి తన ఆత్మ గౌరవాన్ని తీవ్రంగా గాయపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. సారు.. నాకు దానం కాదు.. నా చేతులకు పని నా జీవితానికి ఒక సార్ధకత కావాలి అంటూ భావోద్వేగంగా విజ్ఞప్తి చేశాడు. ఇంట్లోనే బండిగా మారిన తన జీవితం బయట ప్రపంచాన్ని చూడలేకపోతుందని వాపోయాడు. ప్రభుత్వం వికలాంగుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్న, అవి తన గడప దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. మూడు చక్రాల సైకిల్ ను దయచేసి ఇప్పిస్తే తాను కూడా సమాజంలో ఒక మనిషిలా బతకగలనని కుటుంబానికి భారం కాకుండా నిలబడగలనని హృదయ విధానంగా విజ్ఞప్తి చేశాడు. సురేష్ ఆవేదన పై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మందుల సామెల్,అధికారులు నాయకులు స్పందించి మానవత్వంతో చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





## ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన కలెక్టర్

## వికలాంగుడి జీవితానికి చిగురించిన మూడు చక్రాల ఆశ

## జిల్లా కలెక్టర్ కు ప్రజా జ్యోతి దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపిన వికలాంగుడు

**తుంగతుర్తి, డిసెంబర్ 29,(ప్రజా జ్యోతి):**

ప్రజా జ్యోతి దినపత్రికలో పత్రికలో ఇటీవల ప్రచురితమైన నడవలేని కాళ్లకు చక్రాలపైనే ఆశ వికలాంగుడి కన్నీటి విజ్ఞప్తి కథనానికి జిల్లా పాలనను కదిలించింది. కాళ్లు చేతులు లేక ఇంట్లోనే నాలుగు గోడలకే పరిమితమై ఇబ్బందులు పడుతున్న వికలాంగుడి పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, మూడు చక్రాల వాహనాన్ని సోమవారం అందజేయించారు. శారీరక వైకల్యం ఉన్నప్పటికీ ఆత్మస్థైర్యంతో జీవనం సాగిస్తున్న అతడి కథ ప్రజల్లో చర్చకు దారి తీసింది. కథనం వెలువడిన వెంటనే కలెక్టర్ అధికారులను ఆదేశించి అవసరమైన సహాయాన్ని అందించారు. మూడు చక్రాల వాహనం అందడంతో వికలాంగుడి జీవితం కొత్త మలుపు తిరిగింది. తన సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన ప్రజా జ్యోతి దిన పత్రికకు, మానవత్వంతో స్పందించిన కలెక్టర్ కు వికలాంగుల పూల్లూరు సురేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన ప్రజాస్వామ్యంలో మీడియా పాత్రకు, పాలనలో మానవతకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది.

## చొరవ ఫలించింది

## దాయం ఝాన్సీ రెడ్డి ప్రయత్నంతో వికలాంగుడికి మూడు చక్రాల వాహనం

తుంగతుర్తి, డిసెంబర్ 29,(ప్రజా జ్యోతి):వికలాంగుడి సమస్యను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి చొరవ చూపడంతో అతడికి మూడు చక్రాల వాహనం అందేలా మార్గం సుగమమైంది. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి



చెందిన పూల్లూరు సురేష్ దీనస్థితిపై ప్రజా జ్యోతి దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన దాయం ఝాన్సీ రాజిరెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడి వికలాంగుడికి సహాయం అందేలా కీలక పాత్ర పోషించారు. శారీరక వైకల్యం ఉన్నప్పటికీ బయట ప్రపంచాన్ని చూడలేక నాలుగు గోడలకే పరిమితమైన అతని పరిస్థితిని స్వయంగా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకురాలు, అతడికి అవసరమైన వాహనం కోసం అధికార యంత్రాంగాన్ని కదిలించారు. ఆమె చేసిన ప్రయత్నాల ఫలితంగా మూడు చక్రాల వాహనం మంజూరై వికలాంగుడి చేతికి అందింది. ఈ సందర్భంగా వికలాంగుడు మాట్లాడుతూ...తన బాధను అర్థం చేసుకుని సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ, సేవా భావంతో పనిచేస్తున్న కాంగ్రెస్ నాయకులకిది మరో ఉదాహరణగా నిలిచింది.

# సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ సత్తయ్యను సన్మానించిన 5వ వార్డ్ మెంబర్ ఉమా గిరి ప్రసాద్



**నార్కట్ పల్లి, డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ 5వార్డు మెంబర్ మంద ఉమా గిరి ప్రసాద్ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉమా గిరి ప్రసాద్ మాట్లాడుతూ... 5వ వార్డులో ఉన్న పలు అభివృద్ధి పనుల సమస్యలకై కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో, మంద మారయ్య, మంద గోపాల్, మంద దుర్గయ్య, ముందు ఎల్లయ్య మంద సుధాకర్, మంద చంటి, స్వామి, మంద లక్ష్మమ్మ మంద శిల్ప మంద దుర్గమ్మ. మందసరిత. మధు, బోడ శేఖర్ విజయ్ పాల్గొన్నారు.

# దూళ్ళగుట్ట బాల ఉగ్ర లక్ష్మీనరసింహస్వామిరాష్ట్ర స్థాయి పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతాం

### ఎర్రవరం సర్పంచ్ రావుల భవాని వెంకటేశ్వర్లు భాషబోయిన భాస్కరావు

కోదాడ టౌన్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ఉన్న ప్రసిద్ధ దూళ్ళగుట్ట బాల ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర స్థాయి పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతామని గ్రామ సర్పంచ్ రావుల భవాని వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాషబోయిన భాస్కరావు అన్నారు. సోమవారం ఎర్రవరం గ్రామంలో నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో నిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనానికి వస్తున్నారని, అయితే ఇంకా కావాల్సిన మోలిక సదుపాయాలకల్పన. అవసరముందని పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో రహదారులు, విద్యుత్, తాగునీరు, శుభ్రత, భక్తుల విశ్రాంతి సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అలాగే గుట్ట అభివృద్ధికి ప్రభుత్వ శాఖల సహకారంతో నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. దేవాలయ అభివృద్ధితో గ్రామానికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం పెరగడంతో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సయ్యద్ శాలిని మస్తాన్, ఆలయ గౌరవ సభ్యులు బ్రహ్మయ్య, వార్డ్ మెంబర్లు ఎం. శ్రీను, పి. శ్రీహరి, భవాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## జీవాలకు నట్టల మందుల పంపిణీ



**శరాజిపేట వెటర్నరీ డాక్టర్ నవీన్ రెడ్డి**

ఆలేరు డిసెంబర్ 29( ప్రజా జ్యోతి )యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజీపేట గ్రామంలో 1250 గొర్రెలకు , 210 మేకలకు నట్టల నివారణ మందుల ను షా రాజిపేట వెటర్నరీ డాక్టర్ నవీన్ రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంతి మధు, ఉప సర్పంచ్ దూడల శ్రీధర్, సిబ్బంది గోపి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గానికి సన్మానం

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్**



ఆలేరు డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి )యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్తారు వార్డు సభ్యులు ఆంజనేయులు, కనకయ్య, సోమయ్య, పోచమని, రేణుక ,అనిత ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులు త్వరగా పూర్తి చేయాలి

**డిఆర్డిఓ నాగిరెడ్డి**

ఆలేరు డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి )2026 2027 సంవత్సరనికి సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలోని నర్సరీ పనులు త్వర త్వరగా పూర్తిచేయాలని డిఆర్డిఓ నాగిరెడ్డి అధికారులను కోరారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం సందర్శించి గ్రామాలలో నర్సరీ పలులను అధికారులు



పరిశీలించి కూలీలకు మొక్కలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఏపీఓ అరుణకుమారి, టెక్నికల్ అసిస్టెంట్ మానస, సి ఓ లు లక్ష్మీ ,సరళ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం

నార్కట్ పల్లి, డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి): లారీ ఓనర్లపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర్ణయం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అసెంబ్లీలో మాట్లాడిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చిత్రపటానికి నార్కట్ పల్లి ది లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో అధ్యక్షుడు సోమ యుగేందర్ రెడ్డి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సోమ యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో 15 సంవత్సరాలు నిండిన లారీలకు ×1000 ఫిట్నెస్ రెన్యువల్ చేసేవారు. ఒకేసారి సుమారుగా 30 వేల వరకు పెంచడంతో లారీ ఓనర్లు తీవ్ర నష్టాల పాలవుతున్నారని, ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించి గతంలో లాగే 1000 రూపాయలతో ఫిట్నెస్ రెన్యువల్ చేయాలని మా సమస్యలపై నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఈరోజు తెలంగాణ శాసనసభలో ప్రభుత్వాన్ని కోరా అని అన్నారు. దాంతో లారీ ఓనర్ల సమస్యల అసెంబ్లీలో మాట్లాడిన.. ఎమ్మెల్యే వేముల



వీరేశం కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పోలా గోని నరేష్, కోశాధికారి పైల్ల నర్సిరెడ్డి, లారీ ఓనర్స్ వెంకట్ రెడ్డి, జానకి రాములు, ప్రభాకర్ రెడ్డి, రాములు, అంజయ్య, మల్లయ్య, రవీందర్ రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

## నట్టాల నివారణ మందుల పంపిణీ

**మండల పశు వైద్యాధికారి చైతన్య**

ఆలేరు డిసెంబర్ 29( ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని రాఘవపురం గ్రామంలో 437 గొర్రెలకు 84 మేకలకు నట్టల మందు మండల పశువైద్యాధికారి చైతన్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నట్టల నివారణ మందుల ద్వారా జీవాలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జువాలు బలంగా అయి గొర్రెల కాపులకు ఆర్థికంగా లాభాలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరిధి మమతా సంతోష్, ఉప సర్పంచ్ మధ్యల నరేష్, మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్,వార్డు సభ్యులు



ప్రదీప్ ,దేవేంద్ర ,సుస్మిత, మహేందర్ , రాజబాబు, శ్రీకాంత్ రాజు, గొర్ల కాపర్లు బాలయ్య, బిరయ్య ,మల్లయ్య ,రాజాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం

ఆలేరు డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా యువజన కాంగ్రెస్ మూటకొండూరు మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు మోట కొండూరు గ్రామపంచాయతీ 12వ వార్డు సభ్యులుగా గెలుపొందినందున యువజన కాంగ్రెస్ నాయకులకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ గారు, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు మంగ కిరణ్ గారు




అధ్యక్షతన నూతన సర్పంచులకు ఉప సర్పంచులకు గౌరవ వార్డు సభ్యులకు అందరికీ శాలువాతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ మండల యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ ఏం వార్డు మెంబర్ కి సన్మానం జిల్లా కార్యదర్శి ఎమ్ డి జంగీర్

ఆలేరు డిసెంబర్ 29( ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో 2 వ వార్డు మెంబర్ గా గెలుపొందిన కారే రాజు ను సోమవారం పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి జాంగిర్ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్, మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్య రాజయ్య, తదితరులు పాల్గొన్నారు



### టియుడబ్ల్యుజే ( హెచ్ -143 ) జిల్లా కో కన్వీనర్లు గా చెరుకు మల్లేష్, గడ్డమీది చంద్రం నియామకం

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే హెచ్– 143) యూనియన్ జిల్లా కో కన్వీనర్లు గా ఆత్మకూరు(ఎం) నవతెలంగాణ విలేకరి చెరుకు మల్లేష్ ను నియమించినట్లు టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా కన్వీనర్ కళ్ళెం సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా కో కన్వీనర్ల కు యూనియన్ జిల్లా కన్వీనర్ కళ్ళెం సంపత్ సోమవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్, జిల్లా నాయకులు రేగోటి పాండురంగం, మండల నాయకులు లోడి భాస్కర్, మల్లం నవీన్, గాడిపల్లి ఉదయ్ కుమార్,కాడిగల్ల వెంకటేష్, తవిటి అరుణ, మేడి స్వామి,పెండం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ కార్యాలయం ముందు పురుగుల మందు డబ్బాతో నిరసన

## హాలియా ఎక్సైజ్ ఆఫీస్ ఎదుట ఉద్రిక్త



హాలియా,డిసెంబర్29(ప్రజా జ్యోతి) మద్యం షాపుకు అనుమతి ఇవ్వడం లేదంటూ నిరసిస్తూ హాలియా ఎక్సైజ్ కార్యాలయం ముందు మద్యం వ్యాపారి విద్యాసాగర్ రెడ్డి పురుగుల మందు డబ్బాతో నిరసనకు దిగారు.తన బంధువుల పేరిట పెద్దవూర మండల కేంద్రంలో మద్యం షాపును ఏర్పాటు చేసుకునేందుకు ఎక్సైజ్ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని ఆరోపించారు.తన పేరిట నాగార్జునసాగర్ లో ఉన్న మద్యం దుకాణాన్ని చిన్న చిన్న కారణాలతో సీజ్ చేశారని బాధితుడు విద్యాసాగర్ రెడ్డి వాపోయారు. ఎక్సైజ్ అధికారులు తనను వేధిస్తున్నారని సోమవారం హాలియా ఎక్సైజ్ కార్యాలయం ముందు పురుగుల మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలో తమ దుకాణంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని చర్యలు తీసుకున్నారని,పెద్దవూరలో మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా కొంతమంది ప్రోత్సాహంతో తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యాసాగర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మద్యం దుకాణం కోసం ఇప్పటికే ప్రభుత్వానికి కోటి రూపాయలకు పైగా డిపాజిట్ చేశానని,అయితే ఎటువంటి కారణాలు లేకుండా గుర్తు తెలియని వ్యక్తులు మద్యం షాపును ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఉన్న మరో మద్యం వ్యాపారి అండదండలతోనే వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఇట్టి విషయంపై హాలియా ఎక్సైజ్ సీఐ కల్పనను వివరణ కోరగా తాము ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నడుచుకుంటున్నామని తెలిపారు.

# మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ఎర్ర సోమిరెడ్డి



ఆత్మకూర్ ఎం డిసెంబర్ 29(ప్రజాజ్యోతి)ఆత్మకూర్ ఎం మండల బిఆర్ఎస్ బిజెపి పార్టీల సర్పంచులు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశమై మండల ఫోరం అధ్యక్షులుగా లింగరాజు పల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా రాఘవపురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్,ఉపాధ్యక్షులుగా సర్రాముల రామలింగయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో సర్పంచ్ల సమస్యల పరిష్కారం కై కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,మాజీ జెడ్పిటిసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య,టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి,కాంబోజు భానుప్రకాష్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గద్దం దశరథ గౌడ్,సర్పంచుల ఫోరం నూతన కార్యదర్శి పల్లెపహాడ్ సర్పంచ్ సుంకరి మంజుల,కోశాధికారి కప్రాయిపల్లి సర్పంచ్ కొంగరి యాదగిరి,కార్యవర్గ సభ్యులు బీసు ధనలక్ష్మి,గద్దం ముత్తమ్మ,సంఘపాక శ్రీవాణి,కట్టెకోల శ్రీహరి,సూదగాని కళావతి మరియుఅన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గడపగడపకు జననేత్రి కార్యక్రమానికి అపూర్వ స్పందన

**మునగాల, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

మునగాల గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ సోమవారం గ్రామంలో చేపట్టిన గడపగడపకు జననేత్రి కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి అపూర్వ స్పందన లభించింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో నెలకొన్న అన్ని రకాల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఇంటింటికి వెళ్లి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని హరిజన కాలనీ నుంచి ప్రారంభించినట్లు పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు ఈ కార్యక్రమానికి స్పందించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆమె అన్నారు. గ్రామంలోని 14 వార్డుల్లో దశలవారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నల్లపాటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, ఉప్పుల జానకి రెడ్డి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల యుగంధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈధరావు,గ్రామ ప్రజలు, పలువురు నాయకులు , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు కాదు...ప్రమాద మార్గం: కంకర తాకి గాయాల పాలవుతున్న ప్రయాణికులు

## అధికారులు, నాయకులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ప్రజల నిరసన ఇప్పటికైనా పట్టించుకోండి

## లేదంటే ఉద్యమం తప్పదు: పిసిసి అధికార ప్రతినిధి అన్నేపర్తి జ్ఞాన సుందర్ హెచ్చరిక

**తుంగతుర్తి, డిసెంబర్ 29,(ప్రజా జ్యోతి)**

:సొత్తు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నీ ప్రధాన రహదారిపై తవ్వకాలు చేసి నెలలు గడుస్తున్న పునరుద్ధరణ పనులు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు నెమ్మదిగా నడవాల్సి వస్తుండగా, రోడ్డుపై వేసిన కంకర రాళ్లు ఎక్కడ తగులుతాయోనని వాహనదారులు, ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ కంకర తేలిన రోడ్డుపై ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఈ పరిస్థితికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి, తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్ సోమవారం స్థానిక ప్రజలు,ప్రయాణికులతో కలిసి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జ్ఞాన సుందర్ మాట్లాడుతూ.... సెప్టెంబర్ 6 వ తేదీన ఆర్ అండ్ బి



సీనియర్ ఇంజనీర్ సీతారామయ్య సంబంధిత అధికారులతో కలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపడతామని చెప్పి నేటికీ పునరుద్ధరణ పనులు చేయకపోవడం శోచనీయమని మండిపడ్డారు. అట్టి అధికారికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందన లేదని అన్నారు. ఇటీవల మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు వెళుతున్న క్రమంలో రోడ్డుపై వాహనం అదుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై ఎగిసి పడుతున్న దుమ్ము, ధూళి కారణంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. వాహన రాకపోకలతో రోడ్డుపై ఉన్న దుమ్ము మబ్బుల మారి కళ్ళకు,ఊపిరితిత్తులకు సమస్యలు తెచ్చిపెడుతుందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ స్పందించి రోడ్డు పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే స్థానిక ప్రజలు వాహనదారుల తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. నిరసన అనంతరం స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ తో బార అసోసియేషన్ అధ్యక్షులు జ్ఞాన సుందర్ ఫోన్లో సంప్రదించి ఇక్కడి పరిస్థితిని వివరించగా 10 రోజుల్లో పునరుద్ధరణ పనులను చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు ని కలిసి వినతిపత్రం అందజేసిన గొర్రెల కాపలా సంక్షేమ సంఘం

యాదాద్రి జిల్లాప్రజాజ్యోతి (డిసెంబర్ 30):

యాదాద్రి జిల్లాలో గొర్రెల పెంపకమే జీవనాధారంగా వేలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, అయితే వృత్తికి సంబంధించిన సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని,గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దేశబోయిన సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సీజన్ వారీగా వచ్చే వ్యాధులను ముందుగానే గుర్తించి సంవత్సరానికి నాలుగు సార్లు మందుల సరఫరా చేయాలని, ముఖ్యంగా మూతి పుండు వాపు, డెక్క వాపు వంటి వ్యాధులకు అవసరమైన మందులను నిరంతరం అందించాలని డిమాండ్



చేశారు. గ్రామాల్లో కుక్కల దాడులు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా వేలాది గొర్రెలు మృతి చెందాయని, దీనిపై అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం అందలేదని పేర్కొన్నారు. నష్టపోయిన కుటుంబాలు ప్రభుత్వ ఆదరణ లేక రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గొర్రెలకు ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల పెంపకదారులకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా అమలు చేయాలని కోరారు. పదవీకాలం ముగిసి సంవత్సరాలు గడుస్తున్న గొర్రెల పెంపక సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వ ఎన్ఎల్ఎం స్కీమ్ నిబంధనలను సరళతరం చేయాలని, సన్న–చిన్నకారు రైతులకు 100 నుంచి 400 యూనిట్ల వరకు 50 శాతం సబ్సిడీతో గొర్రెల పంపిణీ చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ, సభ్యులు జహంగీర్ యాదవ్, జూకంటి ఉప్పలయ్య, చుక్కల బాలయ్య, అబ్బ సాయిలు, గాజుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మోడ్రన్ కబడ్డీకి మండల క్రీడాకారుల ఎంపి

ఆత్మకూర్ ఎం డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)

ఈ నెల 26,27,28 ఖమ్మం లో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల మోడ్రన్ కబడ్డీ పోటీలలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా జట్టుకు జిల్లా మోడ్రన్ కబడ్డీ అధ్యక్షుడు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొత్త మహాదేవరెడ్డి క్రీడాకారులను అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు సర్టిఫికెట్ లు అందజేశారు.ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు వచ్చే నెల 4వ తేదీ నుండి 10 తేదీ వరకు సూర్యాపేటలో నిర్వహించే మోడ్రన్ కబడ్డీ కోచింగ్ క్యాంప్ లో పాల్గొని ఎంపికైన క్రీడాకారులు జనవరి 20 తారీకు ఒంగోలులో జరిగే జాతీయస్థాయి మోడ్రన్ కబడ్డీ సీనియర్ పురుషుల విభాగంలో పాల్గొంటారు.సెలెక్ట్ అయిన క్రీడాకారులు,కే.మధు ఎండి రెహాన్ ఎ.అభివమ్ ఎల్.మధు ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్ పి.ఉప్పలయ్య , మేనేజర్ బి.సూర్య, ఎన్వైఎం అధ్యక్షుడు డి. మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల అభివృద్ధికి యువతే ముందుండాలి

కోదాడ డి.ఎస్.పి. ఆర్. శ్రీనివాస్‌రెడ్డి



మునగాల మండలంకోదాడ డి.ఎస్.పి. ఆర్. శ్రీనివాస్‌రెడ్డి, డిసెంబర్ 29:మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోదాడ ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన శీతాకాల ప్రత్యేక శిబిరం సోమవారం ఘనంగా ముగిసింది.వారం రోజుల పాటు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ శిబిరం కొనసాగింది. ముగింపు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా కోదాడ డి.ఎస్.పి. ఆర్. శ్రీనివాస్‌రెడ్డి హాజరై ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి. మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుతోపాటు పల్లెలను దత్తత తీసుకొని జాతీయ సేవా పథకం ద్వారా గ్రామాల్లో సేవా కార్యక్రమాలు, అభివృద్ధి సర్వేలు, శ్రమదానం, చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గత వారం రోజులుగా గ్రామంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, సమాజానికి రక్షకులుగా తయారవుతారని తెలిపారు. చదువుతో పాటు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి ఇలాంటి శిబిరాలు దోహదపడతాయన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని, సెల్‌ఫోన్‌కు బానిసలు కాకూడదని సూచించారు. విద్యార్థులు పద్ధతిగా హెయిర్ స్టైల్ ఉంచుకోవాలని, సమయపాలన పాటించాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎన్.ఎస్.ఎస్. పరేడ్‌లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో రణబోతు పిచ్చిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, నీలా సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎన్.ఎస్.ఎస్. సేవకులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, షేక్ అజీజ్ మియా, అశ్విని, నరేష్, కామేశ్వరి, భిక్షం, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ లను ముందస్తు అరెస్ట్

నిడమానూరు,డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): ముందస్తు అరెస్టులతో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించేది ఏమీ లేదని సర్పంచ్ లఫోరం అధ్యక్షుడు కేశ శంకర్ అన్నారు.సోమవారం మండలంలోని ముకుందాపురమాజీ సర్పంచ్ కేశ శంకర్ యాదవ్ , బొక్కమంతులపహాడ్ మాజీ సర్పంచ్ పిల్లి రమేష్ లను.. సర్పంచులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ఇవ్వకపోవడంతో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్నటువంటి సర్పంచులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు .ఈ సందర్భంగా జిల్లా సర్పంచ్ లఫోరం అధ్యక్షుడు కేశ శంకర్ మాట్లాడుతూ ముందస్తు అరెస్టులతో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించేది ఏమీ లేదన్నారు.గతంలో సర్పంచులందరూ కూడా గ్రామాలకు సేవలు చేసి పాత బిల్లులు రాకుండా చాలా ఇబ్బంది పడుతున్నారు .ఈ ప్రభుత్వం పాత బకాయిలకు సంబంధించినటువంటి నల్లగొండ జిల్లాకు రావలసిన రూ.33 కోట్లు ను వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కేశశంకర్ యాదవ్ డిమాండ్ చేశారు.



# ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి

## డి ఆర్ డి ఓ నాగిరెడ్డి



ఆలేరు డిసెంబర్ 29( ప్రజా జ్యోతి) ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని డిఆర్డిఓ నాగిరెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేర్ పట్టణంలో సోమవారం క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో చూస్తే క్రీస్తు పూర్వం, క్రీస్తు శకం అని ఉంటుందన్నారు. ఏసుక్రీస్తు రెండే మాటలు చెప్పారని ఒకటి ప్రేమ మార్గం , ఇరుగుపొరుగు వారిని ప్రేమించాలని బైబిల్లో చెప్పారని అన్నారు. తోటి మనిషిని గౌరవించాలని కోరారు. ఏ మతమైనా , ఏ కులమైనా, ఏ జాతి అయినా తప్పు చేయమని ,ఎక్కడ చెప్పదని వివరించారు.ఏ మతమైనా ,ఏ కులమైన,ఏ జాతి అయిన, తప్పు చేయమని గాని ,అబద్ధం ఆడమని గాని, హత్య చేయమని గాని,దొంగలించాలని గాని చెప్పారని వివరించారు.భగవద్గీత, బైబిల్ ,ఖురాన్ ల లో ప్రేమ మార్గంలో నడవాలని ఉంటుందన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరు ప్రేమ మార్గంలో నడవాలని పాస్టర్లు బోధిస్తారని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా 50 చర్చిలు ఉన్నాయని ,చర్చికి 30 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం క్రిస్మస్ సంబరాలకి కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు తహసిల్దార్ వి ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, పురపాలక కమీషనర్ బి శ్రీనివాస్, ఏపీఎం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెస్ విజయకుమార్, పాస్టర్లు సురేష్ , భాస్కర్, సత్యపాల్, సదానందం , ప్రభుదాస్ , జాన్సా లు, విద్యాసాగర్, జాన్సన్ ,డేవిడ్ కుమార్, బ్యాలారాణి ,సుధాకర్, ఏలియా క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి.

### ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

మునగాల డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):–మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ, సోమవారంసందర్శించి సంఘీభావం తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో ప్రధాన కారకుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డినే అన్నారు. కోడారు రాజేష్ నుండి ఫిర్యాదు స్వీకరించింది, ఈ కేసును దర్యాప్తు చేసింది , కర్ల రాజేష్ ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకున్నది, చట్ట విరుద్ధంగా చిత్రహింసలు పెట్టింది,అతనికి చనిపోయే పరిస్థితి తీసుకొచ్చింది చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డినే అన్నారు.అయితే ప్రధాన కారకుడుగా ఉన్న చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కేవలం కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం ని సస్పెండ్ చేయడం దారుణమైన చర్య అని అన్నారు.కుల వివక్షతను పోలీసు ఉన్నతాధికారులు పాటిస్తున్నారని అన్నారు.చిలుకూరు




ఎస్సై రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్లే సస్పెండ్ చేయడం లేదు అని అన్నారు.తక్షణమే ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని అలాగే కర్ల రాజేష్ మృతదేహానికి నిపుణులైన ఫోరెన్సిక్ డాక్టర్లచేత రీపోస్టుమార్టం చేయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను నెరవేరేంతవరకు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నిరాహార దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు.

# సహకార సంఘాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి

### రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలి

### సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్

ఆత్మకూర్ ఎం డిసెంబర్ 29(ప్రజా జ్యోతి)ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, జిల్లా కేంద్ర సహకార సంస్థలకు పాలక మండళ్లను రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేయాలనే ఆలోచనను విరమించుకొని, సహకార సంఘాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు అవసరమైన యూరియాను ఎలాంటి కొరత లేకుండా సరఫరా చేయాలని కోరారు.సోమవారం ఆత్మకూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, సహకార వ్యవస్థలో సంఘాల సభ్యులతో సంబంధం లేని సొంత రాజకీయ కార్యకర్తలను నామినేట్ చేసే విధానం సహకార వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ, రైతు




పెట్టుబడి సాయం వంటి పథకాలు అనేక మంది రైతులకు అందకపోవడం, యూరియా సరఫరాలో గందరగోళం ఉండటంతో రైతుల్లో ప్రభుత్వంపై వ్యతిరేక భావన నెలకొని ఉన్న పరిస్థితిలో, దొడ్డిదారిన సహకార సంఘాల పాలక వర్గాలను నామినేట్ చేయాలనే ప్రయత్నం తగదని ఆయన వ్యాఖ్యానించారు.ప్రభుత్వ సహకారంతో రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అలాంటి వ్యవస్థలో ప్రజాస్వామ్యాన్ని పక్కనపెట్టి నామినేషన్లకు వెళ్లడం సరికాదని, ప్రభుత్వం ఈ ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రబీ వరి నాట్లు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియాను నిరంతరంగా, కొరత లేకుండా సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూరెళ్ళ గ్రామ ఉపసర్పంచ్ అనుమంతుల రమేష్, వార్డు సభ్యుడు కనబోయిన అంజయ్య, తుమ్మలగూడెం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

### ప్రజా భద్రతపై ప్రత్యేక నిఘాపెట్టాలి

### పెండింగ్ కేసులు పరిష్కరించాలి

### ప్రజాపిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి

### పిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలి

### స్టేషన్ సిబ్బందికి సూర్యాపేట డీఎస్పీ దిశానిర్దేశం

నూతనకల్, డిసెంబర్ 29 ప్రజాజ్యోతి:–మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్‌ను సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు.. రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివారాలు తెలుసుకున్నారు.. పెండింగ్ కేసులను వెంటవెంటనే పరిష్కరించాలని ఎస్ఐ నాగరాజును ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను, కేసు ఫైల్స్ ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు డీఎస్పీ.. అదేవిధంగా స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు.. స్టేషన్ విజిట్ కు వచ్చిన డీఎస్పీకి ఎస్సైతో పాటు స్టేషన్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.. ఎస్సై నాగరాజు పూలకుండి బహుకరించారు.. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలని సూశించారు.. స్టేషన్ పరిధిలోని గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలని, మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు.. ప్రతి విషయాన్ని రికార్డ్ లో నమోదు చేసి పొందు పరచాలని ఆదేశించారు.. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా పలకరిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని సూశించారు.. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలని, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. సామాజిక అంశాలు దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బంది దిశానిర్దేశం చేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజుతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు..



# వయోవృదుల సంక్షేమ ఆశ్రయ సంఘం ఆధ్వర్యంలో బీబీనగర్ నూతన పాలకవర్గానికి సన్మానం

ప్రజాజ్యోతి (డిసెంబర్ 30):బీబీనగర్ మండల కేంద్రంలో ఈరోజు వయోవృద్ధుల సంక్షేమ ఆశ్రయ సంఘం ఆధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్ వారి ఆధ్యరంలో నూతనంగా గెలిపొందిన పాలకవర్గ సభ్యులు,సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, ఉప్పసర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి , వార్డు సభ్యులు ఆకుల రాజా లక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్, దేవరుప్పుల పృథ్వి, రొడ్డ యమున,పాశం కవిత మహిపాల్, కట్ట వినోద్, మంగ అశోక్, సోమా శివ, నెల్లూట్ల శ్రీశైలం, ఆకుల దివ్య సాయికుమార్, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్, ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ ఆశ్రయ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

## రిటైర్డ్ ఐజి మురళి

**నాగార్జునసాగర్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి**

పైలాన్ ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి







1968-69 సంవత్సరం పూర్వ విద్యార్థుల సంఘం సౌజన్యంతో నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మోడల్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శేషు అధ్యక్షత వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,పాఠశాల పూర్వ విద్యార్థి రిటైర్డ్ ఐజి మురళి,వారి బృందం పాల్గొని విద్యార్థులకు క్రీడా దుస్తులు,షూస్,టై బెల్ట్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా రిటైర్డ్ ఐజి మురళి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయంతో విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని అన్నారు,విద్యార్థులకు తన అనుభవాలను వివరించారు ప్రతి విద్యార్థి కూడా లక్ష్యంతో చదువుకోవాలని సూచించారు,అనంతరం తిరుమలగిరి (సాగర్) ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా ఇష్టపడి చదువుకోవాలని తద్వారా విజయం సాధించగలుగుతారని అన్నారు,అనంతరం నాగార్జునసాగర్ ఎస్ పి ఎఫ్,ఆర్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అవలంబించి తల్లిదండ్రుల ఆశయాలు సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలి అన్నారు,ఎస్పీఎఫ్,ఎస్ఐ రఘుబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని పాఠశాలకు మంచి పేరును



తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో బత్తుల రామయ్య, కృష్ణమోహన్,కె ఎస్ సి బోస్,పురుషోత్తం, రాజప్ప,సైదులు,అనంత రాములు,సాంబశివరావు,పోచయ్య సత్యనారాయనార్ల రామదాసు,ఈశ్వరయ్య,మహారాజుల సేవా సంఘం అధ్యక్షులు భద్రయ్య,శ్రీదేవి,కాంగ్రెస్ నాయకులు జంగన్న,సాంబశివరావు,బుజ్జిబాబు,కరణ్,తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా బారిన పడ్డ ఇద్దరు చిన్నారులు- బతికించాలంటే లక్షలో ఖర్చు

## - ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు

**నాగారం డిసెంబర్ 29 ప్రజా జ్యోతి**

.సూర్యాపేట జిల్లా నాగారం మండలానికి చెందిన దున్నపోతుల మహేష్ కుమార్ రేణుక దంపతుల జీవితంలో విషాదం తాండవిస్తోంది. 2016లో వివాహం చేసుకున్న ఈ దంపతులు బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్ నగరానికి వలస వెళ్లారు. వీరికి ఇద్దరు కుమార్తెలు మాన్విక (8 సంవత్సరాలు), అన్విత (6 సంవత్సరాలు). ఇంట్లో పిల్లల నవ్వులతో నిండాల్సిన ఈ కుటుంబాన్ని ఒక అంతుచిక్కని వ్యాధి తీవ్రంగా కుదిపేస్తోంది.ఇద్దరు చిన్నారులు తలసేమియా అనే ప్రమాదకర వ్యాధితో బాధపడుతున్నారు. ఎర్ర రక్త కణాల లోపం కారణంగా శరీరానికి అవసరమైన ఆక్సిజన్ అందక చిన్నారులు తరచూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్యుల సూచనల ప్రకారం ప్రతి 2-3 వారాలకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి. అలా చేయకపోతే చిన్నారుల ప్రాణాలకే ముప్పు పొంచి ఉందని తల్లిదండ్రులు కన్నీళ్లతో చెబుతున్నారు.ప్రారంభంలో హైదరాబాద్‌లోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించినా ప్రయోజనం లేకపోయింది. అనంతరం ఎల్బీ నగర్‌లోని పారమిత పిల్లల వైద్యశాలలో పరీక్షలు నిర్వహించగా తలసేమియా లక్షణాలు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. కొంతకాలం పాటు తలసేమియా సికిల్ సెల్ సొసైటీ కమల హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్లో వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం హైదరాబాద్ ఎల్బీ నగర్‌లోని కామినేని ట్రాన్స్‌ఫ్యూజన్ సెంటర్ రీసెర్చ్ సెంటర్లో చికిత్స పొందుతున్నారు.రెక్కాడితే గానీ పూట గడవని ఈ కుటుంబం ఇప్పటి వరకు చిన్నారుల వైద్య ఖర్చుల కోసం దాదాపు 5 లక్షల రూపాయల వరకు అప్పులు చేసి చికిత్స చేయించింది. కూతుర్ల



ఆరోగ్యం బాగా లేకపోవడంతో తల్లి రేణుక ఇంటివద్దే ఉండి పిల్లలను చూసుకుంటోంది. తండ్రి మహేష్ ఓ ప్రైవేట్ కంపెనీలో చిరుద్యోగిగా పని చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు.వైద్యుల మాటల ప్రకారం ఇద్దరు చిన్నారులకు శాశ్వత చికిత్స (బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్) చేయాలంటే ఇద్దరికీ కలిపి 50 నుండి 60 లక్షల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ పరిస్థితిలో దాతలు, స్వచ్ఛంద సేవా



సంస్థలు, దయగల మనసులు ముందుకు వచ్చి తమ పిల్లల ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.- సహాయం చేయదలచినవారు ఈ వివరాలను సంప్రదించగలరు- బ్యాంక్ ఖాతా పేరు: దున్నపోతుల మహేష్ కుమార్- బ్యాంక్ పేరు: కెనరా బ్యాంక్- శాఖ: నాగారం ఖాతా నెంబర్: 34422250049420- ×ఖీూజ కోడ్: జచీ=దీ0013442- గూగుల్ పే / ఫోన్ పే నెంబర్- 8688884898- చిన్నారి ప్రాణానికి మీ చిన్న సహాయం పెద్ద ఊపిరిగా మారుతుంది

# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా



**సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చి పాప**

మ్యునగాల డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):- ప్రతీ విద్యార్థికి పాఠశాల స్థాయిలో నాణ్యమైన విద్య అందాలన్న సంకల్పంతో ప్రాథమిక విద్యా బలోపేతానికి కృషి చేస్తానని సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చి పాపయ్య పేర్కొన్నారు.మండల పరిధిలో తాడ్వాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి మాట్లాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చి పాపయ్య లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థను అన్నీ విధాలుగా అభివృద్ధి చేయడమే తన ముందుకున్న ప్రధాన లక్ష్యమని చెప్పారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కోదాడ ఎమ్మెల్యే యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో నియోజకవర్గ స్థాయి లో విద్యా ప్ర మాణాల మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపడుతానని తెలిపారు. ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయులు ఎదు ర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కరించడానికి ఎమ్మెల్యే యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య,ఉప సర్పంచ్ సైదులు, మహిళా సంఘం అధ్యక్షురాలు జిల్లేపల్లి సైదమ్మ, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామ

**న్యాంపల్లి, డిసెంబర్ ,29(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన పానగంటి శ్రీను కల్లు గీత కార్మికుడు ఇటీవలే మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. అలాగే అదే గ్రామానికి చెందిన అలుగుబెల్లి సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్, మాజీ జడ్పిటిసి సభ్యులు ఏవి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజు సంజీవ రెడ్డి, పానగంటి వెంకన్న గౌడ్, కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి, మృతుని చిత్ర పటానికి, పార్థీవ దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబాలకు అధైర్య పడవద్దని అండగా మేమున్నామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాంపల్లి హనుమంతు, దోటి పరమేశ్, ఉడుత బిక్షం, నాంపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికలలో గులాబీ జెండా ఎగరడం ఖాయం



## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ టౌన్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఇటీవల జరిగిన స్తానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ గా గెలుపొందిన దొంతగాని అప్పారావు,వార్డు సభ్యులను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికలలో గెలిచిన అందరికీ అభినందనలు తెలిపారు.కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ,కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు.అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు.ఈ ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతగాని అప్పారావు ఒకటో వార్డు మెంబర్ గుండెబోయిన ఏడుకొండలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి తవ్వకాలపై జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు కి వినతి పత్రం అందజేసిన రాఘవాపురం గ్రామస్థులు

ప్రజాజ్యోతి (డిసెంబర్ 30):బీబీనగర్ మండల పరిధిలోని రాఘవపురం గ్రామ పరిధిలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గోల్డెన్ ఫారెస్ట్ పరిధిలోకి వచ్చే ప్రభుత్వ భూముల్లో గత నాలుగు నుంచి ఐదు సంవత్సరాలుగా అనుమతులు లేకుండా మట్టిని తవ్వి అమ్ముకుంటూ కొందరు వ్యక్తులు కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు.రాఘవపురం గ్రామ సర్వే నంబర్లు 35, 37, 538, 554, 553, 527, 570 తదితర భూముల్లో నిరంతరంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ అక్రమ కార్యకలాపాలపై ఇప్పటికే ఎమ్మార్వో, ఆర్డీవోతో పాటు జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.ఈ నెల 28వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను గ్రామ ప్రజలు పట్టుకుని 100 పోలీస్ హెడ్ ఆఫీస్‌కు సమాచారం అందించామని తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించిన అనంతరం వెళ్లిపోయారని, ఆ టిప్పర్లను గ్రామానికి తీసుకువచ్చామని



తెలిపారు.ఇప్పటివరకు అక్రమంగా మట్టి అమ్మకాల ద్వారా కోట్ల వరకు లాభాలు పొందిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేసి, ప్రభుత్వ భూమిని రక్షించాలని జిల్లా కలెక్టర్‌ను రాఘవపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో శృతి మించితే కఠిన చర్యలు తప్పవు

## చైనా మాంజా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం - డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి )**

: డిసెంబర్ 31న జరుపుకునే నూతన సంవత్సర వేడుకల్లో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, శృతి మించితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు. సోమవారం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేడుకలు కుటుంబ సభ్యులతో ఇంటికే పరిమితం కావాలని అర్ధరాత్రిలో వీధుల వెంట కేకులు కట్ చేస్తూ,బాణాసంచా పేలుస్తూ,హంగామా చేస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామన్నారు. డీజేలు ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిగా నిషేధించబడ్డాయి అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలో ఏర్పాటు చేసినా, వేడుకలు అంటూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఈవ్ టీజింగ్ కు పాల్పడిన కేసులు నమోదు చేస్తామని అన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖ విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తారని, ఎవరైనా మద్యం




సేవించి వాహనాలు నడిపిన, రేష్ డ్రైవింగ్ చేసినా, వాహనాలకు సైలెన్సర్లు మార్చి రోడ్ల పైన నడిపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేక్ లు, స్వీట్లు విక్రయించే దుకాణదారులు రాత్రి 11 గంటల లోపు షాపులు మూసివేయాలని, తర్వాత షాపులు తెరిచి ఉంచితే కేసులు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా ఇండియాలో నిషేధించబడిన చైనా మాంజాను విక్రయించే దుకాణాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులు స్నేహితుల మధ్య ఇంటి వద్దనే ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. అందరికీ ముందస్తు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సి ఐ లు పి.ఎన్.డి ప్రసాద్, నాగభూషణరావు, టూ టౌన్ ఎస్సై రాంబాబు తదితరులు ఉన్నారు.

# జనహృదయ నేత రాగ్యా నాయక్ -ఎమ్మెల్సీ శంకర్ నాయక్



## ఘనంగా రాగ్యా 24 వ, వర్ధంతి వేడుకలు,

## రక్తధాన శిబిరం ఏర్పాటు

**మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి ):**

పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసిన జనహృదయనేత రాగ్యా నాయక్ అని ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ అన్నారు. దివంగత నేత ధీరావత్ రాగ్య నాయక్ 24వ వర్ధంతి వేడుకలు సోమవారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రాగ్య నాయక్ సతీమణి మాజీ ఎమ్మెల్సీ చీఫ్ విప్ భారతి రాగ్య నాయక్, కుమారుడు స్కైలాబ్ నాయక్ లతోపాటు వివిధ పార్టీలనాయకులు,కాంగ్రేస్ కార్యకర్తల,వివిధ కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న రాగ్య నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళర్పించారు అనంతరం బస్టాండ్ ఆవరణలో వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగాఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రేస్ పార్టీకి,బడుగుబలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజల పన నిలిచిన నేతగా రాగ్యా నాయక్ పేరొందినార న్నారు.సమితి అధ్యక్షుడి గా,దేవరకొండ ఎమ్మెల్యే గా,డిసిసి అధ్యక్షుడిగా ఈ ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవచేశారన్నారు. వారి హయంలో 12కు 12 అసెంబ్లీ స్థానాలను గెలిపించుకున్నారన్నారు.వారు లేని లోటు ఎవరు తీర్చలేరని పొరపాటు న ఆయన్ను హతమార్చిన మావోయిస్టులు సైతం ఇంతటి మ న్నత నేతను కాల్చినందుకు చివరికి క్షమాపణలు చెప్పిన దుస్థితి ఎక్కడ జరగలేదన్నారు. నూతనంగా ప్రజా ప్రతినిధులుగా బాధ్యత తీసుకున్న వారంతా వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. రాగ్యా ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిరుమరి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య,చిలుకూరి బాలు,పొదిల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ నందిని రవితేజ,మహమ్మద్ అలీ,నర్సిరెడ్డి,బెజ్జం సాయి,శౌరి, బాలాజీ నాయక్,చిట్టిబాబు,భాషా నాయక్,మాన్య నాయక్, లింగ నాయక్,సైదా నాయక్,గాజుల శ్రీను, మాలికాంతారెడ్డి,తగలకొప్పుల సైదులు,సర్పంచ్లు శ్రీహరి,దశ్య, లింగస్వామి, రమణ,గోపాల్,రమేష్,తాలసిరాం,లాలా,కిరణ్,శంకర్,శ్రీనివాస్ రెడ్డి, ఇందిర, గిరిబాబు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువనేత అభిలాష్ నాయక్‌కు కాంగ్రెస్ నేతల జన్మదిన శుభాకాంక్షలు

కొండమల్లేపల్లి, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి): దేవరకొండ



నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ జ్యోతి ప్రసన్న గార్ల ముద్దుల తనయుడు, యువజన కాంగ్రెస్ నాయకుడు నేనావత్ అభిలాష్ నాయక్ గారి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో అభిలాష్ నాయక్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమన్ రెడ్డి మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా యువతలో మంచి గుర్తింపు సంపాదించుకుంటూ, ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అభిలాష్ నాయక్ గారు భవిష్యత్తులో ప్రజాజీవితంలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోల్ ముంతల్ పహాడ్ సర్పంచ్ రామావత్ సరస్వతి రవి నాయక్, గుర్రపు తండా సర్పంచ్ రామావత్ సేవా నాయక్, చింతకుంట్ల కొర్ర తండ ఉపసర్పంచ్ కొర్ర నాగరాజు నాయక్, సి.ఏ.పల్లి వార్డు సభ్యులు ఇస్లావత్ సురేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ఎండి ఖదీర్,పెద్ది శెట్టి మహేందర్, చేపూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ పనులు ప్రారంభించిన బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

ప్రజాజ్యోతి (డిసెంబర్ 30):బీబీనగర్ మండల కేంద్రంలో 1వార్డులో నూతనంగా సీసీ రోడ్ పనులు ప్రారంభించిన సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు సీసీ రోడ్ పనులు త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణిత పింగల్ రెడ్డి,పంజాల వెంకటేష్,కాసుల ఆంజనేయులు గౌడ్,నేరపల్లి ఆంజనేయులు శర్మ, ఉప్ప సర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల రాజా లక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్,రొడ్డ యమున, సోమా శివ,నెల్లూట్ల శ్రీశైలం,పిట్టల శ్యామల శ్రీనివాస్,బుర్రి సుదర్శన్,కాసుల సత్యనారాయణ గౌడ్,రొడ్డ శ్రీనివాస్,పంజాల సదానంద్ గౌడ్, కాసుల రఘునందన్ గౌడ్,యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పాలంచి శ్రీకాంత్, బింగి అచ్చయ్య యాదవ్, పంజాల వేణు గౌడ్, పొట్ట శరత్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవధి కావాలంటూ సి ఇ కి వినతి చేసిన వైటిపిఎస్ ఉద్యోగులు



మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండలం యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఎన్ఈఎం సర్టిఫికెట్ అందజేసేందుకు వ్యవధి కావాలంటూ వైటిపిఎస్ రీజనల్ గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ సీనియర్ ప్రెసిడెంట్ తేజావత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ సుమారు 460 మంది భూ నిర్వాసితులైన ఉద్యోగులు నో ఎర్నింగ్ మెంబర్ సర్టిఫికెట్ ( ఎం ఈ ఎం ) అందజేయాలంటూ వైటిపిఎస్ అధికారులు ఆదేశాలు జారీ చేసిన గడువు ముగిసేందుకు వచ్చిందని కానీ కొన్ని సాంకేతిక కారణాల వలన సర్టిఫికెట్ ను అందజేసేందుకు కొన్ని రోజుల వ్యవధి కావాలంటూ వినతి చేసినట్లు తెలిపారు. ఇదే అంశాన్ని డీజీఎం రాజారావు కు విన్నవించినట్లు తెలిపారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారని, అభ్యర్ధనను సీఎండీ కి పంపించి పరిశీలిస్తామని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆర్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ బానోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు మరియు లయన్స్ క్లబ్ సభ్యులకు సన్మానం



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)పట్టణ కేంద్రంలోని భోదిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్లో నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు మరియు లయన్స్ క్లబ్ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ భాస్కర్ రావు హాజరై మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల పాత్ర గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమంలో కీలకమైనది. వారు తీసుకునే నిర్ణయాలు సమాజములో పెద్దగా మార్పు తీసుకువస్తాయి అని తెలిపారు. సంస్థ అధ్యక్షులు సీత భాస్కర్ మరియు కమిటీ సభ్యులు కలిసి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, లయన్స్ క్లబ్ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, లయన్స్ క్లబ్, భోదిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కోకో పోటీలకు సాగర్ గురుకుల విద్యార్థి అనిల్ ఎంపిక

## జిల్లాస్థాయి కోకో పోటీలకు అజయ్ కార్తీక్ లు ఎంపి

## హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపల్ రవికుమార్

నాగార్జునసాగర్ డిసెంబర్ 29 ప్రజాజ్యోతిబీసీ గురుకుల పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి కోకో పోటీలకు అనిల్,జిల్లా స్థాయి కోకో పోటీలకు అజయ్,కార్తీక్,లు ఎంపిఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు,ఆయన తెలిపిన వివరాలు ప్రకారం సాగర్ బీసీ గురుకుల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న అనిల్ కుమార్ ఈనెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మైత్రివనం మైదానంలో నిర్వహించిన తెలంగాణ కోకో అంతర్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని మంచి ప్రతిభను చూపినట్టు తెలిపారు ఈనెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు కర్ణాటక బెంగళూరు నిర్వహించు జాతీయస్థాయి కోకోపోటీలలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారుఅలాగే నవంబర్ నెలలో భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి కోకో పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అజయ్ కార్తీక్లు ఎంపికైనట్టు తెలిపారు నలగొండ జిల్లా జట్టుకు కెప్టెన్ గా అజయ్ వ్యవహరిస్తున్న నారని తెలిపారు,ఈనెల 30వ తేదీ నుంచి జనవరి ఒకటో తేదీ వరకు వికారాబాద్ లో నిర్వహించనున్న ఎస్జిఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి కోకో పోటీలలో వీరు పాల్గొన్నారు,అనిల్‌ను జాతీయ స్థాయి,అజయ్ కార్తీక్ లు జిల్లాస్థాయి,పోటీలకు తీర్చిదిద్దిన ఏటీపీ సంతోష్ వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి అరుణ నరసింహ తదితరులను ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారుప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని,దానికి అనిల్ సాధించిన విజయమే నిదర్శనమని వారు పేర్కొన్నారు.





# కుదిరితే మానవ సేవ.. లేదంటే మాదవ సేవ..!

### సేవే పరమార్థం అంటున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ తిరుమల నిత్య అన్నదానం లో సేవకుడిగా

మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి ): ఆయన ఎమ్మెల్యే





గా కంటే.. సామాజిక సేవకుడిగానే బహుళ ప్రాచుర్యం పొందాడు.. నిత్యం మానవ సేవలో గడిపే ఆయన.. వీలు దొరికితే మాధవసేవకి అంకితమవుతారు.. ఏదైనా సేవే పరమార్ధంగా భావిస్తారు.. ఆయనే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). సోమవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లి వెళ్ళగానే వెంగమాంబ నిత్య అన్నదాన సత్రం లో శ్రీవారి మహా అన్నదాన ప్రసాద వితరణలో సేవకుడిగా చేరిపోయారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డిస్తూ తన భక్తి తత్పరతను, సేవా గుణాన్ని చాటుకున్నారు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్. వెంకటేశ్వర స్వామి పై అమితమైన భక్తి కలిగిన బిఎల్ఆర్ సంవత్సరంలో వీలు చిక్కినప్పుడల్లా తిరుమల తిరుపతికి వెళ్లి సేవ, ప్రత్యేక పూజల్లో పాల్గొంటూ ఉంటారు.

# అక్రమ మట్టి తవ్వకాలు నిషేధం, జరినామా:

### రాఘవాపురం పాలకవర్గం ఆమోదం

ప్రజాజ్యోతి(డిసెంబర్ 30):
బీబీనగర్ మండలంలోని రాఘవాపురం గ్రామ రెవిన్యూ పరిధిలోని మట్టి సంబంధించి అక్రమ తవ్వకాలు మరియు తరలింపు నిషేధం చెయ్యబడింది మరియు ఒక టిప్పర్ మట్టి అక్రమంగా తరలిస్తే 10,000/- రూపాయలు ఫైన్ మరియు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోబడును అలాగే కొత్తగా ఇండ్లు నిర్మించేవారు, ఎటువంటి వ్యవసాయ అవసరాలు ఇండ్ల అవసరాలకు తప్పనిసరిగా గ్రామ పంచాయతీ నుండి మట్టి పర్మిషన్ తీసుకోవాలని గ్రామ పాలకవర్గం సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, ఉప్పసర్పంచ్ సిల్వరి కవిత మహేష్, వార్డ్ మెంబెర్స్ దొంతిరెడ్డి రాజశేఖరెడ్డి, తోరుపునూరి రవి, న్యాలపట్ల అజయ్ గౌడ్, బియ్య పాండు గౌడ్, జక్కి నగేష్, రక్తని పూర్ణిమ కుమార్,బండారి అశ్విని రాఘవేందర్ గౌడ్, పొట్ట మంగమ్మ నరేందర్,గుంటిమిది విజయలక్ష్మి రవీందర్ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది.



# ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలి

### ఓయూ లో ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యం కల్పించాలంటూ మంత్రి జూపల్లి కి వినతి

**మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి ):**



తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని, ఉస్మానియా యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్లతో సోమవారం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన విద్యార్థులందరికీ 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. 28 సంవత్సరాలు దాటిన విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీలో అడ్మిషన్ పొందినా హాస్టల్ సౌకర్యంకల్పించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వయస్సుకు వసతికి ముడి పెట్టడం సరి కాదన్నారు. ఉద్యోగ సాధన కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులు ఈ యొక్క నిబంధనల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వయస్సు నిబంధనను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్, బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు మనిమంజరి,బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూడూరు భాస్కర్,బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్,గౌతమి పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ రోడ్డు నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేయాలి

### తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా పోరాట సమితి ధర్నా





చిట్యాల డిసెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి): నత్త నడక కంటే కూడా ఘోరంగా, హీనంగా చిట్యాల లోని ఫ్లైఓవర్ రోడ్డు నిర్మాణం సాగుతోందని, దీని కారణంగా పట్టణ ప్రజలు ఉపయోగించే సర్వీస్ రోడ్లనే హైవే రోడ్లుగా మరల్చడం, అవి ట్రాఫిక్ ధాటికి, మోకాలి లోపలికి గుంతలు ఏర్పడడం, ప్రతి వాహనం టైర్లు ఎగిరిపడి, తీవ్ర ప్రమాదానికి గురవుతూ పట్టణ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, విపరీతమైన ప్రమాదాలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికార గణం గొప్పలకు పోయి, నిధులు లేకుండా పనులు ప్రారంభించి పట్టణ ప్రజలను, హైవే ప్రణ ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇది సహించలేని అంశమని, సంక్రాంతి పండుగ సందర్భంలో ఈ ట్రాఫిక్ మరింత పెరగనుందని, తక్షణం ఈ రోడ్డు నిర్మాణానికి తగిన నిధులను మంజూరు చేసి, గుత్తేదారు ద్వారా త్వరగా ఈ పనులను ముగించాలని, లేనిచో తీవ్రంగా పోరాడవలసి వస్తుందని:: ప్రజా పోరాట సమితి (పిఆర్పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి హెచ్చరించారు. సోమవారం చిట్యాల తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా పోరాట సమితి (పిఆర్పిఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పిఆర్పిఎస్ నాయకులు నాగేళ్ల యాదయ్య, ఉయ్యాల లింగస్వామి, బర్రె సంజీవ, జిట్ట వెంకన్న, చిత్రగంటి నవీన్, పురం రాంబాబు, గడ్డం రాములు, గాద శ్రీహరి, బైరు వెంకన్న గౌడ్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ చైర్ పర్సన్ గా ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి ):తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ చైర్ పర్సన్ గా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ను నియమిస్తూ సోమవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా వైస్ చైర్మ పర్శన్స్ గా పూనమ్ చంద్రకళ,విశ్లవత్ లింగం నాయక్,సెడ్మాకి ఆనంద్ రావ్,కురకులమల్లిఖార్జున్ లను నియమించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గా ఎన్నికైన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనులు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులు అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. గిరిజనుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలుచేయాలని,గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# రైతుల సంక్షేమమే లక్ష్యంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పనిచేయాలి

## సిబ్బంది పనితీరును మెరుగు పర్చుకోవాలని, పారదర్శకత, బాధ్యతతో బ్యాంకు కార్యకలాపాలు సాగాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి): రైతుల సంక్షేమమే లక్ష్యంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అఫీషియల్ పర్సన్ ఇన్చార్జిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి




సోమవారం ఆమె జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిసిసిబి ద్వారా వివిధ పంటలకు ఇచ్చే రుణ పరిమితి పై సమీక్షించారు. వ్యవసాయం, ఉద్యానం, పాడి పరిశ్రమ, రంగాలలో ఇచ్చే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పై చర్చించారు. డిసిసి బ్యాంకు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు బ్యాంకుపై ఎక్కువగా ఆధారపడుతున్న నేపథ్యంలో వారికి సకాలంలో రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పంట రుణాలు మధ్యకాలిక, దీర్ఘకాలిక రుణాల మంజూరులో జాప్యం లేకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బ్యాంకులో పెండింగ్‌లో ఉన్న రికవరీ, ఎన్‌పీఏల తగ్గింపు, ఖాతాదారులకు మెరుగైన సేవల అందింపుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తూ, కోర్ బ్యాంకింగ్ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. సిబ్బంది పనితీరును మెరుగుపర్చుకోవాలని, పారదర్శకత, బాధ్యతతో బ్యాంకు కార్యకలాపాలు సాగాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు బ్యాంకు ద్వారా సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా బ్యాంకు పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శంకర్ నాయక్, జనరల్ మేనేజర్ నర్మద, డి సి ఓ పత్యానాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ కే సుభాషిని, ఎల్ డి ఎం శ్రామిక్, బ్యాంకు డైరెక్టర్లు, తదితరులు హాజరయ్యారు.

# ఇంటి వద్దకే పెన్షన్:రాఘవాపురం గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్

ప్రజాజ్యోతి (డిసెంబర్30):బీబీనగర్ మండలంలో రాఘవాపురం గ్రామంలో పెన్షన్ దారులకు సంబంధించి నడవలేని వృద్ధులకు, వికలాంగులకు, మానసిక వికలాంగులకు మరియు ఇతర కారణాల వాళ్ళ వలన గ్రామ పంచాయతీ రాలేని వారికి ఇంటి



వద్దకే పెన్షన్ ఇప్పించాలని పాలకవర్గం సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్,ఉప్పసర్పంచ్ సిల్వరి కవిత మహేష్, వార్డ్ సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖరెడ్డి, తోరుపునూరి రవి, న్యాలపట్ల అజయ్ గౌడ్, బియ్య పాండు గౌడ్, జక్కి నగేష్, రక్తని పూర్ణిమ కుమార్,బండారి అశ్విని రాఘవేందర్ గౌడ్, పొట్ట మంగమ్మ నరేందర్, గుంటిమిది విజయలక్ష్మి,రవీందర్ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది.

# నాంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్ ల సమావేశం

నాంపల్లి, డిసెంబర్, 29 (ప్రజా జ్యోతి):మండల పరిధిలోని 32 గ్రామ పంచాయతీల నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచుల పరిచయ కార్యక్రమం 2026 జనవరి 2న జరగనుంది. సోమవారం నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న పరిచయ సమావేశ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన సర్పంచులందరూ సమయానికి విచ్చేసి విజయవంతం చేయాలని, అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని అన్నారు. అనంతరం గ్రామాభివృద్ధి పలు అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తుంది.

## మోటకొండూరులో ప్రమాదవశత్తు ఆంధ్రప్రదేశ్ వాసి విద్యుత్ షాక్ తో మృతి

ఆలేరు డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని దిలావర్పూర్ గ్రామ శివారులో ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లాకు చెందిన పొలంకి సీతారాం మోట కొండూరు 11 కెవి సబ్ స్టేషన్ నుండి ఇక్కుర్తి చామకూరి రైస్ మిల్లుకు వెళ్లే లైన్ పై పనిచేస్తుండగా ప్రమాదవశత్తు విద్యుత్ ఘూతానికి గురై మరణించినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పొలంకి సీతారాం తో పాటు మున్నా అన్సారి, బజరంగీ, సర్వయ్య, ముఖేష్ మోహిన్, వీరు అందరూ కలిసి విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా



విద్యుత్ ఘూతానికి గురైనట్లు తెలిపారు. గాయపడిన వారిని ఆలేరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన మృతదేహాన్ని మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

## గ్రీవెన్స్ డే ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా దరఖాస్తులు స్వీకరించిన జిల్లా ఎస్పీబాధితులకు న్యాయం జరగేలా పారదర్శక విచారణ చేపట్టాలి : జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి ఐపీఎస్

మహబూబ్ నగర

.ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి / గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా, ఈరోజు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి ఐపీఎస్ గారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 15 మంది ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను శ్రద్ధగా విని, ఆయా సమస్యలకు సంబంధించిన వివరాలను సంబంధిత పోలీస్ అధికారులు, ఎస్. హెచ్. ఓలతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారణ చేపట్టి, చట్టపరమైన విధి విధానాల ప్రకారం తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు భరోసా కల్పిస్తూ, అనవసరంగా సివిల్ వివాదాలలోకి వెళ్లకుండా చట్ట పరిధిలోనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలకు పరిష్కారం లభించని సందర్భాల్లో ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లోనుకాకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, న్యాయం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి ఐపీఎస చేశారు.

